**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**

ప్రచురణార్థం/ ప్రసారార్థం : **తేది : 28 సెప్టెంబర్, 2020.**

## తీర్మానం

సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సమావేశం ఈ రోజు (28) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఆన్‌లైన్‌లో జరిగింది. సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాన్ని విడుదల చేస్తున్నాం.

అమరావతి పరిధిలో 400 మంది పారిశుద్ధ్య కార్మికులు గత 7 నెలల జీతాల బకాయిలు చెల్లించాలని గత ఆరునెలలుగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తూ తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. అయినా ప్రభుత్వం వారి వేతనాలు ఇప్పటి వరకూ చెల్లించలేదు. పైగా సెక్షన్ 144, సెక్షన్ 30 క్రింద నోటీసులు జారీచేసి ఆందోళన చేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు బెదిరింపులకు దిగడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు చెల్లించాలని ఈరోజు సిఆర్‌డిఎ వద్ద ఆందోళనకు సిద్ధమైన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబూరావు, సిఐటియు నాయకులు డేవిడ్ తదితరులను హౌస్ అరెస్టుచేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. ప్రభుత్వం నిరంతరం సంక్షేమం గురించి మాట్లాడుతూ మరోవైపు పారిశుద్ధ్య కార్మికులకు గత 7 నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం గర్హనీయం. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాలని, హౌస్ అరెస్టులను ఆపాలని ప్రభుత్వాన్ని సమావేశం డిమాండ్ చేస్తున్నది.

= = = =